వరద బాధితులకు ఆపన్న హస్తం

వరదలతో సర్వం కోల్పోయి, కనీసం తినేందుకు తిండి, తాగేందుకు నీళ్లు కూడా లేని దయనీయ స్థితికి చేరిన వరద బాధితులను ఆదుకునేందుకు, ఆపన్న హస్తం అందించేందుకు మానవ తామూర్తులు అనేకమంది ముందుకొస్తున్నారు. తమకు చేతనైనంతగా వివిధ రూపాల్లో సాయపడుతున్నారు.

రాంలీలా పునరావాస కేంద్రంలో వైద్య సేవలను పర్యవేక్షిస్తున్న హెల్త్ డైరెక్టర్ రవీందర్‌నాయక్, వైద్యాధికారులు

ఖమ్మం: రాయల స్ఫూర్తితో అన్నదానం చేస్తున్న కుటుంబీకులు, అభిమానులు

ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్న గుడ్ షపర్డ్ బాధ్యులు

'మిత్ర' విరాళం రూ.10 లక్షలు

ఖమ్మం, సెప్టెంబర్ 4: వరద బాధితులను ఆదుకునేందుకు నగరానికి చెందిన మిత్ర ఫౌండేషన్, మిత్రా మిత్ర బృందం ముందుకొచ్చాయి. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మిత్ర ఫౌండేషన్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్‌కుమార్ బుధవారం రూ.10 లక్షల చెక్కును అందజేశారు. గతంలో భద్రాచలం వరద బాధితుల సహాయార్థం రూ.11 లక్షలు అందించిన విషయాన్ని మంత్రికి ఫౌండేషన్ బాధ్యులు తెలిపారు.

దుస్తులు, దుప్పట్లు పంపిణీ

రఘునాథపాలెం, సెప్టెంబర్ 4: మండలంలోని మంచుకొండ గ్రామానికి చెందిన క్రీస్తు కృప ప్రార్థనామందిరం నిర్వాహకులు దుస్తులు, దుప్పట్లు, పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ సమూహం బాధ్యులు సరోజిని, మానుకొండ జ్యోతి, నిర్మల కలిసి వరద బాధితులకు దస్తులు, వంట సామగ్రి అందించారు.

'రాయల' స్ఫూర్తితో..

ఖమ్మం, సెప్టెంబర్ 4: తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన సీపీఐ-ఎంఎల్ (మాస్‌లైన్) నేత రాయల చంద్రశేఖర్ స్ఫూర్తితో ఆయన కుటుంబీకులు, అభిమానులు కలిసి టీఎన్‌జీవోస్ కాలనీలోని కరుణగిరి వద్ద వరద బాధితులకు అన్నదానం చేశారు. దుప్పట్లు అందించారు.

పీవైఎల్, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో..

ఖమ్మం, సెప్టెంబర్ 4: నగరంలోని వరద బాధితులకు పీవైఎల్, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో నాయకులు అన్నదానం నిర్వహించారు. దుస్తులు పంపిణీ చేశారు.

బాధిత పాత్రికేయులకు..

ఖమ్మం, సెప్టెంబర్ 4: మున్నేరు వరదలతో బాధితులుగా మారిన పాత్రికేయులకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి అండగా నిలిచారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

శ్రేయాస్ మీడియా అన్నదానం

ఖమ్మం సిటీ, సెప్టెంబర్ 4: ఖమ్మం ధంసలాపురంలోని బాధితులకు శ్రేయాస్ మీడియా, శ్రేయాస్ ఇంపాక్ట్ ఫౌండేషన్ మంగళ, బుధవారాల్లో అన్నదానం నిర్వహించాయి. నల్లి శ్యాంప్రసాద్, శారద తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్లో..

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 4: మున్నేటి ముంపు బాధితులకు స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాల సేవలు బుధవారమూ కొనసాగాయి. కరుణగిరి ప్రాంతంలో రోటరీనగర్ గుడ్‌షపర్డ్ చర్చి బాధ్యులు రాజీవ్ గృహకల్ప కాలనీ వాసులకు ఆహార పొట్లాలను, నిత్యావసర సరుకుల కిట్లను అందజేశారు. ఏపీ, తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ బాధ్యులు.. మండలంలో వందలాది మందికి అన్నదానం చేశారు. బైపాస్ రోడ్డులోని రాంలీలా ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలను హెల్త్ డైరెక్టర్ రవీందర్‌నాయక్ పర్యవేక్షించారు. ఫీవర్ సర్వే, పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు.

వరద బాధితులకు వాసవీ భజన బృందం చేయూత

వైరా టౌన్, సెప్టెంబర్ 4: ఖమ్మం వరద బాధితుల సహాయార్థం వైరా వాసవీ నటరాజ భజన బృందం సభ్యులు 25 కేజీల బియ్యం, పాత బట్టలను అందజేశారు.

ఫొటోగ్రాఫర్ల సంఘం..

సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 4: మున్నేరు ముంపులో ఉన్న ఫొటోగ్రాఫర్లకు సత్తుపల్లి మండల యూనియన్ నుంచి బుధవారం జిల్లా కమిటీ ఆదేశానుసారం రూ.15,600 జిల్లా బాధ్యులు కనకారావు అందజేశారు.

ఎలాంటి నష్టం కలిగినా ఆదుకుంటాం: పొంగులేటి


అశ్వని కుటుంబీలకు చెక్కు అందిస్తున్న పొంగులేటి

కూసుమంచి, సెప్టెంబర్ 4: వర్షాలు, వరదల వల్ల ఎలాంటి నష్టం కలిగినా ఆదుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అధికారులు ఇంటింటికీ వచ్చి సర్వే చేసి వివరాలు తీసుకుంటారని అన్నారు. కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో బుధవారం పర్యటించిన ఆయన.. వరద ప్రభావిత గ్రామాల్లో జరిగిన నష్ట తీవ్రతను పరిశీలించారు. అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇళ్లు, పంటలు, పశువులు నష్టపోయిన వారిని పూర్తిగా ఆదుకుంటామని అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా రూ.5,430 కోట్ల నష్టం

వరదలు, వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా రూ.5,430 కోట్ల మేర నష్టం వాటిల్లిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. కేంద్రం నుంచి సాయాన్ని కోరామని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో జరిగిన ఈ విపత్తులో వేల కోట్ల ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు వరదపాలయ్యాయని అన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకునే లక్ష్యంతో సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కూసుమంచి మండలం పాలేరు వడ్డెర కాలనీని బుధవారం పరిశీలించిన అనంతరం.. విలేకరులతో మాట్లాడారు. ఖమ్మం మున్నేరు, కూసుమంచి పాలేరు వరద బీభత్సాన్ని సృష్టించాయని అన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు

కారేపల్లి, సెప్టెంబర్ 4: ఇటీవల వరదలో కొట్టుకుపోయి మృతిచెందిన నూనావత్ మోతీలాల్, అశ్వనీ కుటుంబానికి బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధిలోని గంగారంతండాలోని వారి ఇంటికి మంత్రి ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి వెళ్లి మోతీలాల్ భార్య నేజీ, కుమారుడు అశోక్‌కు రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అశ్వని మృతితో దేశం మంచి శాస్త్రవేత్తను కోల్పోయిందని అన్నారు.

నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి: వీపీ గౌతమ్

మధిర, సెప్టెంబర్ 4 : మధిర మున్సిపాలిటీ పరిధిలో వరదకు గురైన ప్రాంతాల్లో తీసుకున్న చర్యలపై బుధవారం పురపాలక సంఘం అడ్మినిస్ట్రేటర్ కమిషనర్ వీపీ గౌతమ్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వరదల వల్ల ఎలాంటి ప్రాణనష్టం, పెద్ద ప్రమాదాలు జరగకుండా చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్‌ను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మిషనరీ, జేసీబీలు, ఆటోలు, ట్రాక్టర్లను ఎంగేజ్‌కు తీసుకొని వరద ప్రాంతాల్లో వెంటనే చేపట్టాలన్నారు. వరద బాధితుల వివరాలు సేకరించి చూపించి ఫార్మెట్లలో మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని వారిని ఆదేశించారు. వరద బాధితులకు నిత్యవసర వస్తువులకు సంబంధించిన వార్డు ఆఫీసర్లు మాత్రమే అందజేశారు. నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. రీజినల్ డైరెక్టర్ కం అప్పిలేట్ మున్సిపల్ కమిషనర్ మసూద్, మధిర మున్సిపల్ కమిషనర్ షఫి ఉల్లా, చైర్‌పర్సన్ లత, తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

రఘునాథపాలెం, సెప్టెంబర్ 3: మున్నేరు వరద ఉధృతికి ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేట ప్రాంతంలో దెబ్బతిన్న పంటలను జిల్లా వ్యవసాయ అధికారి(డీఏవో) డి.పుల్లయ్య బుధవారం పరిశీలించారు. దెబ్బతిన్న పంటల వివరాలను ఖమ్మం అర్బన్ వ్యవసాయ అధికారి నుంచి తెలుసుకున్నారు. రామన్నపేట రైతు వేదికలో రుణమాఫీ కుటుంబ నిర్ధారణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఖమ్మం డివిజన్ ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు, ఏవోలు కిశోర్‌బాబు, భాస్కర్, ఏఈవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పారదర్శకంగా పంట నష్టం నివేదికలు: డీఏవో

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 4: వరదల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి పారదర్శకమైన నివేదికను సిద్ధం చేయాలని డీఏవో పుల్లయ్య ఆదేశించారు. పాలేరు ఏడీఏ సరితతో కలిసి ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. వరదల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాల వల్ల జిల్లాలో సుమారుగా 60 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ఇప్పటికే ప్రాథమికంగా అంచనా వేసినట్లు చెప్పారు. అయితే పూర్తి స్థాలో నష్టం అంచనా వేసేందుకు ఏవోలు, ఏఈవోలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు చెప్పారు. నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందేవిధంగా నివేదిక తయారు చేస్తున్నామన్నారు. ఏవో ఉమానగేష్, ఏఈవోలు పాల్గొన్నారు.

బుగ్గవాగు పొంగి కేసీఆర్ కాలనీ మునక

కారేపల్లి, సెప్టెంబర్ 4: మండల పరిధిలోని పేరుపల్లి సమీపంలోని బుగ్గవాగు బుధవారం పొంగి ప్రవహించడంతో కేసీఆర్ కాలనీ ముంపునకు గురైంది. దీంతో స్థానికుల సహాయంతో అధికారులు అప్రమత్తమై ఇండ్లలోని ప్రజలను, సామాన్లను ట్రాక్టర్ల ద్వారా పునరావాస కేంద్రానికి తరలించారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ కేసీఆర్ కాలనీలో పర్యటించి నీటిలో మునిగిన ఇండ్లను పర్యవేక్షించారు.

రుణమాఫీ దరఖాస్తుల పరిశీలన వాయిదా

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 4 : మండలంలో రైతువేదికల వద్ద నిర్వహిస్తున్న రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే, రుణమాఫీ దరఖాస్తుల పరిశీలనను వాయిదా వేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎం.రాధ బుధవారం తెలిపారు. రుణమాఫీ అవ్వని రైతుల కోసం వ్యవసాయశాఖ గత నెల 28 నుంచి నిర్వహిస్తున్నట్లు రైతు కుటుంబసభ్యుల నిర్ధారణ సర్వేను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. రుణమాఫీ కాలేదని ఫిర్యాదులు అందిన రైతుల రుణఖాతాలు, ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం పరిశీలన అనంతరం వారి కుటుంబసభ్యుల వివరాలు యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం గ్రామాల ప్రకారం తేదీలు ప్రకటించి రుణమాఫీ షెడ్యూల్ రద్దవుతుందని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన
ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **బాణోత్ శంకర్**, S/o : (లేటు) **రాంజ్యా (అలియాస్) రాందాస్**, వయస్సు : 27 సం॥లు, **వృత్తి :** డ్రైవింగ్, **నివాసం :** ఇ.నెం. 2-121, నడిమితండ గ్రామము, ఖమ్మం రూరల్ మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరైనైనమా ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద మాపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి మన్న అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మ జిల్లా అశ్వారెన్సుల రిజిస్ట్రారు మరియు ఖమ్మ రూరల్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో, ఖమ్మ జిల్లా ప్రజాపరిషత్, ఖమ్మ రూరల్ మండల, ఏదులాపురం రెవిన్యూ గ్రామ, పెద్దతండ గ్రామ పంచాయితీలో గల ఇ.నెం. 2-121 మిం.లే.లో గల సంబంధిత మొత్తం స్థల విస్తీర్ణము. 116-88 చ॥గ॥ఇం= 97-72 చ॥మీ॥లు స్థిరాస్తిలో నిర్మించబడిన ఆర్.సి.సి. రూఫ్ గల ఇంటి నిర్మాణ వైశాల్యము. 501-79 చ॥అ॥లు, మరియు అందుగల విద్యుత్ సర్వీస్ కనెక్షన్, విద్యుత్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్సు యుక్తముగా, **డాక్యుమెంట్ నెం.6301/2018** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు:** నేను ఈ రోజున బాణోత్ నరేష్ కి గిఫ్ట్ ఇచ్చిన నివాస గృహము, ఇ.నెం. 2-121 మిం.లే. **పడమర :** 30'-0'' వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** 5'-0'' వెడల్పు గల గల్లీ, **దక్షిణం :** భూక్యా రెడ్డి గారి నివాస గృహము ఇ.నెం. 2-122.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందంపై దాడులు సరికాదు..

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పుల్లయ్య

లచ్చగూడెంలో మాట్లాడుతున్న పెంట్యాల పుల్లయ్య

చింతకాని, సెప్టెంబర్ 4 : ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంతంలో నిరాశ్రయులైన వారికి పరామర్శలు, సహాయ చర్యలు చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందంపై అధికార పార్టీకు చెందిన దుండగుల దాడులు సరికావని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య బుధవారం అన్నారు. లచ్చగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ 10ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నాయని, ఎక్కడా గొడవలకు తావులేకుండా మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శ పాలన కొనసాగించారని గుర్తుచేశారు. మండల కమిటీ సభ్యులు గురజాల హనుమంతరావు, గడ్డం శ్రీను, బోడ్డు వెంకట్రామారావు, నన్నక కోటయ్య, వేముల నర్సయ్య, గురజాల కృష్ణ, ప్రసాద్, నర్సింహారావు, అరవింద్, పట్టేటి గోపయ్య, ఉపేందర్, శ్రీను పాల్గొన్నారు. అదేవిధంగా వర్షానికి కోతకు గురైన రోడ్లకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు చింతకాని తహసీల్దార్ అనంతరాజుకు బుధవారం వినతిపత్రం అందించారు.

అధికారులను అడ్డుకున్న వరద బాధితులు

- 'మా కాలనీకి రావొద్దు.. గో బ్యాక్' అంటూ నినాదాలు
- మధిర మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన

మున్సిపల్ కమిషనర్‌ను నిలదీస్తున్న బాధిత కుటుంబాలు

మధిర, సెప్టెంబర్ 4 : భారీ వర్షాలు, వరదలతో నిరాశ్రయులైన తమను పట్టించుకోకపోవడంతోపాటు కనీసం సహాయక చర్యలు చేపట్టకపోవడంపై ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ నగర్, ముస్లిం కాలనీకి చెందిన బాధితులు అధికారులను బుధవారం అడ్డుకున్నారు. నాలుగు రోజులు తమను పట్టించుకునే వారు కరువయ్యారని, కనీసం ఆహారం, తాగునీరు అందించే దిక్కులేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీకి మున్సిపల్ కమిషనర్‌తోపాటు తహసీల్దార్ రాంబాబు, రాష్ట్ర మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ కమిషనర్ వీపీ గౌతమ్ వస్తున్నారని తెలుసుకున్న వరద బాధితులు వారిని నిలదీశారు. 'మీరు మా కాలనీకి రావొద్దు.. గో బ్యాక్' అంటూ నినాదాలు చేశారు. నాలుగు రోజులుగా పట్టించుకోకుండా ఇప్పుడు వచ్చి ఏం చేస్తారని ప్రశ్నించారు. దీంతో అధికారులు చేసేది లేక వెనుదిరిగి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లిపోయారు. దీంతో అక్కడికి చేరుకున్న బాధితులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. బీఆర్ఎస్ నాయకుడు మొండితోక జయాకర్, సీపీఐ నాయకుడు బెజవాడ రవిబాబు వరద బాధితులను శాంతింపజేశారు. అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. దీంతో బాధితులు ఆందోళన విరమించి వెళ్లిపోయారు.

సహాయక కార్యక్రమాల పర్యవేక్షణ

మామిళ్లగూడెం, ఆగస్టు 4: మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో సహాయక కార్యక్రమాల్లో 525 మంది శిక్షణ కానిస్టేబుళ్లు పాల్గొంటున్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, జలగం నగర్, నగరంలోని కాల్వొడ్డు, ప్రకాష్‌నగర్, ధంసలాపురం తదితర ప్రాంతాల్లోని బాధితులకు వీరు సేవలందిస్తున్నారు. సీపీ సునీల్‌దత్ బుధవారం పర్యవేక్షించారు.

వాగులు, చెరువుల వద్దకు వెళ్లొద్దు: సీపీ

వర్షాల కారణంగా పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులను చూసేందుకని వాటి వద్దకు ప్రజలు వెళ్లరాదని, ప్రమాదకర పరిస్థితిని తెచ్చుకోవద్దని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఓ ప్రకటనలో హెచ్చరించారు. సెల్ఫీ మోజులో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా నీటి ప్రవాహంలో పడిపోయే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. మరో ఐదు రోజుల వరకు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున అప్రమత్తంగా ఉండాలని కోరారు.

చేపలవేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ వ్యక్తి మృతి

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 4: చేపలవేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన బాలేశ్వర్ (30) నాలుగేళ్లుగా ఖమ్మం రూరల్ మండలంలోని తల్లంపాడులో నివసిస్తూ పెయింటింగ్ పని చేస్తూ జీవిస్తున్నాడు. ఇతడితోపాటు ఆ గ్రామానికి చెందిన మరో ఐదుగురు వ్యక్తులు తల్లంపాడు హైవే బ్రిడ్జి కింద ఉన్న కాలువలో వలలు వేసి మంగళవారం రాత్రి చేపలవేటకు వెళ్లారు. చేపలుపట్టే సమయంలో ప్రమాదవశాత్తూ కాలువలోపడి మృతిచెందాడు. ఖమ్మం రూరల్ పోలీసులు గాలింపు ప్రక్రియ చేపట్టగా బుధవారం మద్యాహ్నం అతడి మృతదేహం లభ్యమైంది. మృతుడి సోదరుడు రవియాదవ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సీపీఆర్‌తో తప్పిన ప్రాణాపాయం

రఘునాథపాలెం, సెప్టెంబర్ 4: వరద బాధిత ప్రాంతంలోని ఓ వ్యక్తికి గుండెపోటు వచ్చింది. అక్కడే విధుల్లో ఉన్న ఆర్ఎస్ఐ వెంటనే సీపీఆర్ చేసి ప్రాణాలు నిలిపారు. నగరంలోని ధంసలాపురంలో సల్మాన్‌రాజు అనే వ్యక్తికి బుధవారం గుండెపోటు వచ్చింది. అక్కడికి దగ్గరలోనే వరద బాధిత సహాయ చర్యల్లో పాల్గొంటున్న ఆర్ఎస్ఐ రమేశ్‌కు ఈ విషయం తెలిసింది. ఆయన వెంటనే అక్కడకు చేరుకుని సీపీఆర్ చేశారు. కొద్దిసేపటి తర్వాత కోలుకున్న సల్మాన్‌రాజును ఆస్పత్రికి తరలించారు.

గంజాయి పట్టివేత

రఘునాథపాలెం, సెప్టెంబర్ 4: గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురిని రఘునాథపాలెం పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపిన వివరాలు.. మహారాష్ట్రకు చెందిన ఆకాశ్ మహదేవ్ పవర్, రాహుల్ ఇంగిలే, నారాయణ శాంతారాం చౌదరి కలిసి ఏపీలోని అనకాపల్లి నుంచి 88 కేజీల ఎండు గంజాయిని రవాణా చేస్తున్నారు. ఈ సమాచారంతో వీ వెంకటాయపాలెం వద్ద సీఐ ఆధ్వర్యంలో పోలీసు మాటు వేసి ఆ ముగ్గురిని పట్టుకున్నారు. వారి నుంచి 88 కిలోల ఎండు గంజాయిని స్వాధీనపర్చుకున్నారు. కేసు నమోదు చేశారు.

దోమల నివారణపై అవగాహన

మధిర రూరల్, సెప్టెంబర్ 4: మధిర మండలం దెందుకూరు పీహెచ్‌సీ వైద్యులు మహాదేవపురం ఎస్సీ కాలనీలో బుధవారం పర్యటించారు. డాక్టర్ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ దోమల నివారణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

వీళ్లకు లేవు.. వాళ్లకే సెలవులు!

- విద్యాసంస్థల నిర్వహణపై సర్కారు ఆదేశాలు
- నియోజకవర్గాల వారీగా సెలవులపై భిన్నాభిప్రాయాలు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 4 : ప్రభుత్వ విద్యాసంస్థలను నియోజకవర్గాలు విభజించి సెలవులు ప్రకటించడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రెండు రోజుల నుంచి కేజీ టు పీజీ వరకు అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే బుధవారం అన్ని విద్యాసంస్థలు తెరుచుకునేందుకు సన్నద్ధం కాగా.. ఉదయం 9 గంటల సమయంలో వర్షాల కారణంగా మళ్లీ సెలవులు ప్రకటిస్తున్నట్లు అధికారులు సందేశాలు పంపించారు. ప్రభుత్వ విద్యాసంస్థలు మినహా అత్యధిక ప్రైవేట్ పాఠశాలలకు అప్పటికే విద్యార్థులు చేరుకోవడంతో మధ్యాహ్నం వరకు తరగతులు నిర్వహించారు. బుధవారం ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల్లో శుక్రవారం వరకు జిల్లావ్యాప్తంగా అన్ని యాజమాన్యాలకు సెలవులు ప్రకటించినట్లు పేర్కొన్నారు. మళ్లీ బుధవారం సాయంత్రానికి ఆ ఆదేశాల్లో మార్పులు చేశారు. గురువారం నుంచి సత్తుపల్లి, వైరా నియోజకవర్గాల్లోని విద్యాసంస్థలకు సెలవుల్లేవని, ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గాల్లోని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటిస్తూ కలెక్టర్ ఆదేశాలిచ్చారు. అయితే దీనిపై భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

వైద్యారోగ్య శాఖ సంచాలకుడి పర్యటన

ఖమ్మం సిటీ, సెప్టెంబర్ 4: జిల్లాలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో బుధవారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సంచాలకుడు డాక్టర్ రవీంద్ర నాయక్ పర్యటించారు. తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డ్రగ్ స్టోర్‌ను, ల్యాబ్‌ను పరిశీలించారు. వైద్య సేవలపై రోగులను ఆరా తీశారు. అక్కడి నుంచి నేరుగా ఖమ్మం చేరుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను, మంచికంటి నగర్‌లో వైద్య శిబిరాన్ని పరిశీలించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వరికూటి సుబ్బారావు పాల్గొన్నారు.

బాధిత విద్యార్థికి 'ఎస్‌బీఐటీ' అభయం

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 4: ఖమ్మం రూరల్ మండలం నాయకన్‌గూడెం దగ్గర వరద నీటి ప్రవాహంలో తల్లిదండ్రులను కోల్పోయిన షేక్ షరీఫ్‌కు ఎస్‌బీఐటీ కళాశాల యాజమాన్యం అభయ హస్తం చాచింది. నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో ఇతడు బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అతడి చదువుకు ఎలాంటి ఆటంకం రాకుండా చూసుకుంటామని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులు లేని తమ కళాశాల విద్యార్థులకు ఫీజులో కొంత మాఫీ చేయాలని తీర్మానించినట్లు పేర్కొన్నారు.

నాగులవంచ బీఆర్ఎస్ టీంకు కేటీఆర్ అభినందన

కేటీఆర్ చేసిన ట్వీట్

చింతకాని, సెప్టెంబర్ 4 : మండలంలోని నాగులవంచ బీఆర్ఎస్ గ్రామశాఖను అభినందిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన రోడ్డుకు గ్రామశాఖ కార్యకర్తలు మరమ్మతులు చేయడంతో బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజ్ అభినందిస్తూ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌కు స్పందిస్తూ కేటీఆర్ ట్